

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ హామీ ఇచ్చిన జగన్ రెడ్డి జాబ్‌లెస్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ఉపయోగపడే సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి యువత భవిత ప్రశ్నార్థకంగా మార్చారు. గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా సరఫరా చేస్తూ యువతను సంసారానికి పనికిరాకుండా చేస్తున్నారు. - నారా చంద్రబాబు నాయుడు

**అంగన్వాడీలపై ఉక్కుపాదం సర్కార్ నిరంకుశత్వమే: లోకేష్**

3

**అంగన్వాడీల పోరు ఉధృతం**

**ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి యత్నం...**

8

నేటి నుంచి మూడు రోజులు

## కుప్పంలో చంద్రబాబు పర్యటన



- బహిరంగ సభలు
- పార్టీ నేతలతో సమావేశాలు
- జనసేన నేతలతో మాటామంతీ
- శ్రీకనకదాస విగ్రహావిష్కరణ

3

# భారీ మెజారిటీతో పసుపు జెండా ఎగురవేయాలి

- ఓడినా నియోజకవర్గాన్ని వీడలేదు, ప్రజలతో మమేకమయ్యాను
- సొంతనిధులతో 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాను
- మళ్లీ అక్కడే పోటీచేయాలనుకుంటున్నావా అని చంద్రబాబు అడిగారు
- మంగళగిరి ప్రజలు నాలో కసి పెంచారు, తగ్గేదే లేదన్నాను
- నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో లోకేష్

2



**లక్ష ఓట్ల మెజారిటీతో లోకేష్‌ను గెలిపించుకుంటాం!**

**తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న యువనేత భేటీలు**

4

గంజాయి వనాలకు జగన్ సర్కారే

## కంచెలా కాపలా కాస్తోందా?



- జగన్ వచ్చాక గంజాయి వనాల ధ్వంసం నిలిపేశారు
- తోటల ధ్వంసానికి నిధులివ్వక విపరీతంగా సాగయిన గంజాయి
- ఆందోళన వ్యక్తం చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

3

## జగన్ పాలనలో పారదర్శకతకు పాతర: అచ్చెన్నాయుడు

**మద్యం అమ్మకాల వివరాలు తెలిపే వెబ్‌సైట్ తొలగించటం దారుణం**

**తిరిగి తెరిపించాలంటూ సీఎస్‌కు లేఖ**

అమరావతి: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పాలనలో పారదర్శకతకు, జవాబుదారీతనానికి పాతరేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు సంబంధించిన వెబ్‌సైట్‌ను తొలగించడంపైనా, మద్యం అమ్మకాలు జరుగుతున్న తీరుపైనా అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డికి బుధవారం అచ్చెన్నాయుడు లేఖ రాశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం లోపించిదని లేఖలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బ్రిటీష్ వలస పాలన నాటి రహస్య విధానాలను అవలంబిస్తోందన్నారు. ప్రభుత్వ జీవోలను కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయటం నిలిపివేసిందన్నారు. హైకోర్టు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోండంతో హడావుడిగా కొన్ని జీవోలు అప్‌లోడ్ చేస్తోందన్నారు. సుపరిపాలన అంటే పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థత అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఆ లక్షణాలే లేవన్నారు.

- మిగతా 3లో..



చర్చకు సవాల్ విసిరి

### తోక ముడిచిన సీదిరి

మంత్రి అప్పలరాజుకు లోకేష్ గురించి మాట్లాడే అర్హత లేదు: కొల్లు



7

పొన్నూరు ఎమ్మెల్యే దోపిడీలో

### సీఎం జగన్‌కి వాటా

రెండో రోజు ప్రజాపోరు పాదయాత్రలో ధూళిపాళ్ల నరేంద్ర



13

### కర్షకులు, కార్మికులకు అండగా నిలుస్తున్నది టీడీపీ ఒక్కటే: గొట్టుముక్కల



5

జగన్‌రెడ్డి మోసపు హామీలు, మంత్రుల మొక్కుబడి చర్చలు..

అంగన్‌వాడీలపై ప్రభుత్వానిది బాధ్యతారాహిత్యం: ఆచంట సునీత



6

చైతన్యరథం

# భారీ మెజారిటీతో పసుపు జెండా ఎగురవేయాలి





మంగళగిరి: ఓడిన తరువాత ఈ నాలుగేళ్ల తొమ్మిది నెలల్లో మంగళగిరి ప్రజల మనసులను గెలుచుకున్నానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఓడినా నేను నియోజకవర్గాన్ని వీడలేదు. నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యాను. ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర పార్టీలనుంచి ఎంతమంది వచ్చి చేరినా ఇప్పుడున్న కేడర్ ను కాపాడే బాధ్యత నాది అన్నారు. తాడేపల్లిలోని సీఎస్ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన మంగళగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. యువనేత లోకేష్ వచ్చినప్పుడు అభిమానుల కేరింతలు, నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది. వేదికపైనున్న పార్టీ నేతలను పేరుపేరునా లోకేష్ పలకరించారు. యువనేతను పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గజమాలతో సత్కరించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ విస్తృతస్థాయి సమావేశానికి విచ్చేసిన నా ప్రాణ సమానమైన మంగళగిరి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మంగళగిరి ప్రజలది మంచి మనసు. మంగళగిరి మినీ ఆంధ్రప్రదేశ్ లాంటిది. రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలవారు మంగళగిరిలో నివసిస్తారు. గతంలో గ్రామగ్రామానికి తిరిగి చేనేతలు, స్వర్ణకారులు, బీసీలు, దళితులు, ఎస్టీలు, మైనారిటీల సమస్యలను తెలుసుకున్నాను. యువగళం యాత్రలో అనేక సమస్యలు విన్నపుడు నాకు మంగళగిరి గుర్తు వచ్చేది, వారు చెప్పే సమస్యలన్నీ నేను మంగళగిరిలోనే తెలుసుకున్నాను. 2019లో గతంలో టీడీపీ ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజకవర్గంలో నేను పోటీచేశాను, ప్రజలు దయ చూపలేదు. ఆనాడు లోకేష్ ఏమిటో ప్రజలు తెలుసుకోలేకపోయారు. ఓడినా నేను నియోజకవర్గాన్ని వీడలేదని లోకేష్ అన్నారు.

## సొంతనిధులతో 27 సంక్షేమ కార్యక్రమాలు

గత నాలుగేళ్ల తొమ్మిది నెలల కాలంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యాను. సొంత నిధులతో 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాను. అన్న క్యాంటీన్ల ద్వారా పేదవారి ఆకలి తీర్చాం, పెళ్లి కానుకలు అందజేసాం, స్వయం ఉపాధి కోసం తోపుడు బళ్లలు అందించాం. స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా మెషిన్లు అందించాం. ఎన్టీఆర్ సంజీవని ద్వారా ఉచితంగా వైద్యం, మందులు ఇస్తున్నాం. యువ పేరుతో స్కిల్ డెవలప్మెంట్ అందిస్తున్నాం, జలధార పేరుతో ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందిస్తున్నాం, వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేసాం, యువత కోసం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేసాం, టోర్నమెంట్లు నిర్వహిస్తున్నాం. దివ్యాంగుల కోసం ట్రై సైకిల్స్ ఇచ్చాం, రజక సోదరులకు ఇస్త్రీ బళ్లలు అందించాం. స్వర్ణకారులకు లక్ష్మీనరసింహ స్వర్ణకార సహకార సంఘం ఏర్పాటు చేసాం. పురోహితులు, పాస్టర్లు, ఇమామ్ లకు పండుగ కానుకలుఇస్తున్నాం.రోడ్లకు మరమ్మతులు చేసాం. కొన్ని రోడ్లు వేసాం, నాయీ బ్రాహ్మణులకు సెలూన్ చైర్లు అందించాం. కార్మికుల కోసం వెల్డింగ్ మెషిన్స్ అందించాం. కోవిడ్ సమయంలో వైద్య సహాయం అందించాం. టీడీపీ కార్యకర్తలకు ఆర్థిక సాయం అందించాం, ఆర్ఎంపీ డాక్టర్లకు వైద్య పరికరాలు అందించాం. వేసవిలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటుచేసాం. దళిత బిడ్డల పెళ్లి కి తాళిబొట్లు అందిస్తున్నాం, చేనేత కార్మికులకు రాట్నాలు అందించామని లోకేష్ చెప్పారు.

## మంగళగిరి ప్రజలు నాలో కసి పెంచారు

ఓడినపుడు చాలామంది నన్ను ఎగతాళి చేశారు. మళ్లీ మంగళగిరి నుంచే పోటీచేయాలనుకుంటున్నావా అని చంద్రబాబు అడిగారు. మంగళగిరి ప్రజలు నాలో కసి పెంచారు. తగ్గేదే లేదని చెప్పాను. వైసీపీ ప్రభుత్వం మంగళగిరికి చేసింది గుండుసున్నా. రెండుసార్లు వైసీపీని గెలిపించారు, మంగళగిరి అభివృద్ధి ఎలా ఉండాలి? ఇప్పుడు ఎమ్మెల్యేనే మారిపోయే పరిస్థితి వచ్చింది? ఎమ్మెల్యే ఆర్కే రాజీనామా చేశాక మీడియా మిత్రులతో మాట్లాడుతూ మా సీఎం మంగళగిరి ప్రజలను మోసం చేశారన్నారు. ఆర్కేను గెలిపిస్తే మంత్రిని చేస్తానని మాటతప్పి, మడమతిప్పారు, ప్రత్యేక నిధులు కేటాయిస్తానని చెప్పి నయాపైసా కేటాయించ లేదు. ఆర్కే నే జగన్ పని అయిపోయిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం మంగళగిరి ప్రజలను మోసం చేసిందని లోకేష్ విమర్శించారు.

## మంగళగిరి అభివృద్ధి బాధ్యత నాది

మంగళగిరిని నా కడుపులో పెట్టుకుని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా. ఓడిపోయినా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడ్డా. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించా. టీడీపీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో ఇళ్లులేని పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టిస్తాం. నియోజకవర్గంలో ఎసైన్డ్, ప్రభుత్వ, ఇరిగేషన్, ఎండోమెంట్ భూముల్లో దశాబ్దాలుగా ఎంతోమంది పేదలు నివసిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి రెండేళ్లలో వారి స్థలాలను రెగ్యులరైజ్ చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్

టిడ్కో ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నేను తీసుకుంటా. తాడేపల్లిలో రైతులకు అత్యంత ఇబ్బందికరంగా తయారైన యూ 1 జోన్ ఎత్తేసి ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం. నియోజకవర్గంలో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఫ్లైఓవర్, అండర్ పాస్ లు ఏర్పాటుచేస్తాం. ఉపకులాల వారీగా అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు, స్మశానాలకు స్థలాలు కేటాయిస్తాం. రైతాంగానికి అండగా నిలబడతాం. నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది, వాటర్ గ్రిడ్ ద్వారా శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. భూగర్భ డ్రైనేజి ఏర్పాటుచేసే బాధ్యత నాది. ఇక మనముందు ఉన్నది కేవలం వందరోజులు మాత్రమే. నియోజకవర్గంలోని పెద్దల వద్దకువెళ్లి కలుస్తున్నాను. సమయాన్ని బట్టి అందరినీ కలుస్తా. నాయకులకు ప్రొటోకాల్, ఈగోలు వద్దు, అందరం కలిసి పనిచేద్దామని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## గ్రూప్ రాజకీయాలు వద్దు

ఓటర్ వెరిఫికేషన్ పై కేడర్ అంతా దృష్టిసారించాలి, ఇందుకోసం క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ ఏర్పాటుచేశాం. ప్రతిగడపకు వెళ్లి మన హామీలను ప్రజల్లోకి వెళ్లాలి, ఇప్పటికి 52వేల ఇళ్ల వద్దకు వెళ్లారు, జనవరికల్లా అన్ని ఇళ్లకు వెళ్లాలి. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ పేరిట చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారు, ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

మన నియోజకవర్గంలో ఇళ్లు లేని వారు, రెగ్యులరైజ్ చేయాల్సిన వివరాలు సేకరించాలి. ప్రతి గడపకూ వెళ్లాలి. కార్యకర్తలు, నాయకులు గ్రూప్ రాజకీయాల జోలికి వెళ్లవద్దు. ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి నేను ఉన్నాను.

రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలో ఎవరు మంచి పనితీరు కనబరుస్తారో వారినే నేను గౌరవిస్తాను. వారానికి 5రోజులు ఓపిగ్గా ప్రజల వద్దకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు రాసుకోండి. 45రోజుల్లో పూర్తిచేయవచ్చు. ప్రచార ఆర్భాటం వద్దు. బూత్ లలో ఉన్న కమిటీ సభ్యులు ప్రతి గడప తొక్కాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. వైకాపా వాళ్ల ఇళ్లకు కూడా వెళ్లి మనం అమలుచేసే పథకాలు తెలియజేయాలని లోకేష్ సూచించారు.

## కేడర్‌ను కాపాడే బాధ్యత నాది

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇతర పార్టీలనుంచి పలువురు వచ్చినా ఇప్పుడున్న కేడర్ ను కాపాడే బాధ్యత నాది. మనవారిని ఇబ్బంది పెట్టిన వారిని ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి తీసుకోను. పార్టీకోసం ఎవరు ఎంతకష్టపడ్డారో నాకు తెలుసు, మీ బాధ్యత నాది. ఈ ప్రభుత్వంలో అందరూ పోలీసులతో సహా బాధితులే. నాయకులంతా అందరూ ప్రజల్లో ఉండి, ప్రజలతో మమేకమై మంగళగిరిలో భారీ మెజారిటీతో పసుపు జెండా ఎగురవేయాలి.

వచ్చే ఎన్నికల్లో నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే చంద్రబాబుతో పోరాడి ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా. వచ్చే వంద రోజులు పార్టీకోసం కేడర్ అంతా అహర్నిశలు కృషిచేయండి. ఇప్పటి వైసీపీ ఇన్‌చార్జి గురించి మాట్లాడాల్సిన పనిలేదు, ఎవరేమిటో ప్రజలకు తెలుసునని లోకేష్ అన్నారు.

## వైసీపీ పేటీఎం బ్యాచ్ ప్రచారాలు నమ్మొద్దు

మళ్లీ ప్రత్యేకంగా క్లస్టర్, యూనిట్, బూత్ బాధ్యులతో సమావేశమవుతాను. ఓడిన తరువాత ఈ నాలుగేళ్ల తొమ్మిది నెలల్లో మంగళగిరి ప్రజల మనసులను గెలుచుకున్నాను. మంగళగిరి నుంచే పోటీచేస్తా. ఎటువంటి అపోహలు వద్దు. వైసీపీ పేటీఎం బ్యాచ్ ప్రచారాలు నమ్మొద్దు. సొంత బాబాయిని చంపి మనపై నెట్టారు, కోడికత్తి డ్రామా ఆడి, ఆ నెపాన్ని మనపై వేసిన చరిత్ర వైసీపీది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మనం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాబోయే అయిదేళ్లలో మంగళగిరి రూపురేఖలు మార్చే బాధ్యత నాది, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీకి ఘనవిజయం చేకూర్చాలని లోకేష్ కోరారు.









# గంజాయి వనాలకు జగన్ సర్కారే కంచెలా కాపలా కాస్తోందా?

- జగన్ వచ్చాక గంజాయి వనాల ధ్వంసం నిలిపేశారు
- తోటల ధ్వంసానికి నిధులివ్వక విపరీతంగా సాగయిన గంజాయి
- ఆందోళన వ్యక్తం చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అమరావతి: గంజాయి వనాలకు జగన్ సర్కారు కంచెలా మారి కాపలా కాస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. గంజాయి వనాల ధ్వంసానికి ప్రతి ఏటా కేటాయించే నిధులు, జగన్ వచ్చాక విడుదల చేయకపోవడాన్ని ప్రశ్నిస్తూ బుధవారం లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీలో విచ్చలవిడిగా గంజాయి,డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందన్నారు. దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న గంజాయి ఏపీ నుంచే రవాణా అవుతోందని.. కట్టడి చేయాల్సిన సర్కారే చేష్టలుడిగి చూడటం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రతి ఏటా డిసెంబర్ నెలలో ఆంధ్ర- ఒడిశా బోర్డరులో ఏపుగా పెరిగిన గంజాయి తోటలు ధ్వంసం చేయిస్తాయని, దీని కోసం నిధులు కూడా కేటాయిస్తాయని పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్, రెవిన్యూ, మైనింగ్, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని ఒడిశా ప్రభుత్వ సహకారం కూడా తీసుకుని, కూంబింగ్ ఆపరేషన్ చేపట్టి మరీ ప్రతి ఏటా గంజాయి తోటలను డిసెంబరు నెలలో ధ్వంసం చేస్తారని తెలిపారు. దీని కోసం అవసరమయ్యే నిధులు ప్రతి నెల డిసెంబర్ నెలలోనే బడ్జెట్ కేటాయించి గంజాయి తోటల ధ్వంసం పనులు చేపడతారని వివరించారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో ఐదేళ్లపాటు ఇలాగే గంజాయి తోటలను పెద్ద ఎత్తున ధ్వంసం చేశామన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్లు పూర్తయినా, ఒక్క ఏడాది కూడా డిసెంబర్ నెలలో బడ్జెట్ కేటాయింపు జరపలేదని, గంజాయి తోటల ధ్వంసం పనులు చేపట్టలేదని, కనీసం దీనిపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష కూడా చేయలేదని లోకేష్ వెల్లడించారు. ఏపీ డ్రగ్స్ హబ్‌గా మారిపోయినా, గంజాయి గుప్పుమంటున్నా..జగన్ సర్కారు గంజాయి తోటల ధ్వంసాన్ని ఆపేయడం అనుమానాలకు తావి



స్తోందన్నారు. ఏపీని జగన్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా మార్చేశారని, ఇతర రాష్ట్రాలకి గంజాయి తరలింపు లో ప్రధాన పాత్ర వైకాపా నాయకులదేనని ఆరోపించారు. వైకాపా గంజాయి మాఫియా ఒత్తిడితోనే డిసెంబరు నెలలో జరగాల్సిన గంజాయి తోటల ధ్వంసం ప్రక్రియ నిలిపేశారనే ఆరోపణలకి జగన్ సర్కారు సమాధానం చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు.

# నేటి నుంచి మూడు రోజులు కుప్పంలో చంద్రబాబు పర్యటన

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు గురువారం నుంచి మూడు రోజులపాటు సొంత కుప్పం నియోజకవర్గంలో పర్యటించను న్నారు. గురువారం (28వ తేదీ) ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి బయలుదేరి 10.40 గంటలకు బెంగళూరు లోని హెచ్ఏఎల్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో 12.20 గంటలకు హొసకోటే రోడ్డులోని వైట్‌ఫీల్డ్స్, కాటమనాలూరులోని కేఎంఎం రాయల్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుని బెంగళూరు టీడీపీ ఫోరమ్ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం అనంతరం రోడ్డు మార్గంలో కుప్పం నియోజక వర్గంలోని గుడుపల్లి బస్టాండ్ సెంటర్‌కు మధ్యాహ్నం 3.45కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో పాల్గొని సాయంత్రం 5.30కి కుప్పంలోని టీడీపీ ఆఫీసుకు వెళతారు. స్థానిక పార్టీ నాయకులతో సమావేశం అనంతరం రాత్రి 7.30 గంటలకు పీ మనోహర్ నివాసానికి వెళ్లి, అక్కడనుండి 8.10 గంటలకు కుప్పం ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకుంటారు.

శుక్రవారం (29వ తేదీ) ఉదయం 11.30 గంటలకు బయలుదేరి 12.00 గంటలకు శాంతిపురం ఎన్టీఆర్ సర్కిల్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు శాంతిపురం లక్ష్మీ థియోటర్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల నుంచి పలువురు టీడీపీలో చేరతారు. అనంతరం 3.00 గంటలకు రామకుప్పం పోలీసుస్టేషన్ సెంటర్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడనుండి 5.00 గంటలకు కుప్పంలోని ఎంఎం ఫంక్షన్‌హాలుకు చేరుకుని, జనసేన నాయకులతో సమావేశమవుతారు. అనంతరం 6.00 గంటలకు కుప్పంలోని బీసీఎన్ గ్రాండ్ హోటల్‌లో టీడీపీ నాయకులతో సమావేశమై, రాత్రి 8.15 గంటలకు కుప్పం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు.

శనివారం (30వ తేదీ) మధ్యాహ్నం 12.20 గంటలకు కుప్పం పీఈఎస్ మెడికల్ కళాశాల సమీపంలోని కురుబ భవన్‌కు చేరుకుని శ్రీకనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించి, సభలో పాల్గొంటారు. 2.35 గంటలకు కుప్పంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శిస్తారు. తరువాత కుప్పంలోని పెద్దపులి గంగమ్మ గుడిలో అమ్మవారిని దర్శించుకుంటారు. కొద్దిసేపు బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని, 3.30గంటలకు కుప్పం మసీదును సందర్శిస్తారు.

అక్కడ ప్రార్థనలు, మైనారిటీ నేతలతో సమావేశం అనంతరం సాయంత్రం 4.30 గంటలకు కుప్పంలోని మల్లనూర్ బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని బహిరంగసభలో పాల్గొంటారు. 5.40 గంటలకు అక్కడ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 8.00 గంటలకు బెంగళూరు హెచ్ఏఎల్ విమానాశ్రయానికి చేరుకుని, 9.15గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని, 9.35 గంటలకు జూబ్లీహిల్స్‌లోని నివాసానికి చేరుకుంటారు.

# అంగన్వాడీలపై ఉక్కుపాదం సర్కార్ నిరంకుశత్వమే

## అక్రమ అరెస్టులు జగన్ నియంతృత్వానికి నిదర్శనం: లోకేష్

అమరావతి: గత 15రోజులుగా తమ న్యాయబద్ధమైన డిమాండ్లపై పోరాడుతున్న అంగన్వాడీలపై జగన్ ప్రభుత్వం కర్కశత్వాన్ని ప్రదర్శించడం దుర్మార్గమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై వైకాపా ప్రభుత్వం కొంచెం కూడా శ్రద్ధ పెట్టలేదని బుధవారం ఒక ప్రకటనలో లోకేష్ ఆరోపించారు. వేతనాల పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ భద్రత వంటి పలు అంశాలపై ఉద్యమిస్తున్న అంగన్వాడీల పై జగన్ రెడ్డి ఉక్కుపాదం మోపడం నిరంకుశత్వమే. శాంతియుతంగా నిరసనలు తెలుపుతూ...తమ డిమాండ్లపై ప్రజాప్రతినిధుల ఇళ్లకు వెళ్లి వినతిపత్రం ఇచ్చే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అంగన్వాడీలకు లేవా? విజయవాడ ధర్నాచౌక్ లో నిరసన తెలిపేందుకు ఏర్పాటు చేసుకున్న శిబిరాన్ని అర్ధరాత్రిలుగా పీకేసి, అంగన్వాడీలను అక్రమంగా ఈడ్చుకుంటూ బస్సుల్లో పడేసి అరెస్టు చేయడం జగన్ నియంతృత్వానికి నిదర్శనం. అంగన్వాడీ





సోదరీమణుల న్యాయబద్ధమైన పోరాటానికి టీడీపీ సంపూర్ణ మద్దతు ఉంటుంది. అంగన్వాడీ సోదరీమణుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని లోకేష్ డిమాండ్ చేశారు.

### అమానవీయంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలపై సైకో సర్కారు అత్యంత అమానవీయంగా వ్యవహరిస్తోందని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఆందోళన కార్యక్రమానికి వెళ్తున్న వనమ్మ అనే అంగన్‌వాడీ వర్కర్ దారిలోనే సంగం మండలం తరుణవాయిలో అశువులు బాయడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో వ్యవహరించడం వల్లే అంగన్వాడీ వర్కర్ వనమ్మ బలైంది. ప్రభుత్వ అలసత్వం, జగన్ నియంత పాలన అంగన్ వాడీలకు శాపంగా మారింది. ఇప్పటికైనా దున్నపోతు ప్రభుత్వం మొద్దునిద్ర వీడి మానవతా దృక్పథంతో అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జీవోలు జీవోఐఆర్‌లో పెట్టకపోవడంపై

# హైకోర్టులో విచారణ



అమరావతి: ప్రభుత్వ జీవోలను జీవోఐఆర్‌లో పెట్టక పోవడంపై హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు రాజ్యాంగ పరమైన అంశాలు ఇమిడి ఉండటంతో లోతుగా విచారణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఏపీ ఈ గెజిట్‌లో ఐదు శాతం మాత్రమే జీవోలను పెడుతున్నారని పటిషనర్ తరఫు న్యాయవాది ఉమేష్ చంద్ర తెలిపారు. ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసి జీవోలను తీసుకోమనడం సరికాదన్నారు. ఆర్టీఐ, రాజ్యా ంగ స్ఫూర్తికి కూడా విరుద్ధంగా జీవోల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని మరోన్యాయవాది శ్రీకాంత్ వెల్లడించారు. జీవోలను వివిధ కేటగిరీల్లో విభజించి దేనిని కూడా వెబ్ సైట్‌లో ఉంచడం లేదని న్యాయవాది కారుమంచి ఇంద్రనీల్ చెప్పారు. ప్రభుత్వం ఆర్టీఐ చట్టా నికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని,అసలు జీవోలు పెడి తే కదా తమకు తెలిసేది అనిమరో న్యాయవాది యల మంజుల బాలాజీ ప్రశ్నించారు. అయితే తాము అన్ని జీవోలను గెజిట్‌లో ఉంచుతున్నామని ప్రభుత్వ న్యాయ వాది సుమన్ చెప్పారు.ఇరువర్గాల వాదనలు విన్న తర్వా త కేసును లోతుగా విచారించాల్సిన అవసరం ఉందని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# జగన్ పాలనలో పారదర్శకతకు పాతర: అచ్చెన్నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

గత టీడీపీ ప్రభుత్వంలో మద్యం రోజువారీ విక్రయాలు, నాణ్యత, పరిమాణానికి సంబంధించిన సమాచారాన్ని, అమ్ముడైన మద్యం కేసులతో సహా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం వివరాలను పారదర్శ కంగా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచేదన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పుటి నుంచి.. మద్యం సంబంధిత కేసులను ఆన్‌లైన్ నుండి తొలగించారు. తదనంతరం, అమ్మకాలు, ఆదాయ వివరాలు కూడా ఆన్‌లైన్ నుండి తొలగిం చారు. దీంతో పారదర్శకతకు పాతరేసినట్లయింది. ఇప్పటికే రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జరుగుతున్న తీరుపై తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి.

దేశమంతటా చిన్నచిన్న దుకాణాల్లో కూడా ఆన్ లైన్ చెల్లింపులు జరుపుతుంటే మనరాష్ట్రంలో మద్యం అమ్మకాల్లో మాత్రం కేవలం నగదు చెల్లింపులనే అనుమతిస్తున్నారు. మద్యం దుకాణాల్లో కేవలం నగదు చెల్లింపులే జరుగుతున్నందువల్ల పారదర్శకత లేకుండా పోతోంది. ఆదాయాన్ని పక్కదారి పట్టించేందుకు, దాచిపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే అనుమానాలు వస్తున్నాయి. ఆదాయాన్ని దాచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. అదే సమయంలో మద్యం విక్రయాలకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ప్రభుత్వం మూసివేయటం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడినట్లు విమర్శలు వస్తున్నాయి. మద్యం అమ్మకాల వివరాలను ఎన్నికల సంఘం దృష్టికి రాకుండా తప్పించేందుకే ప్రభుత్వం వెబ్‌సైట్‌ను మూసివేసిందనే ఆరోపణలు వస్తున్నాయి. మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్న సందర్భంలో ఎన్నికల సంఘం కంటపడకుండా ఉండేందుకు వైకాపా ప్రభుత్వం లిక్కర్ డేటాను రహస్యంగా ఉంచుతోంది. కోర్టు స్క్రూటినీ నుంచి తప్పించుకునేందుకు, లిక్కర్ డేటానే తారుమారు చేసేందుకు లిక్కర్ డేటాను వెబ్ సైట్ నుంచి తొలగించారు. ఈ విషయంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునేలా అధికారులను బలిపశువులు చేసేందుకు రాజకీయ పెద్దలు ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. తప్పుడు పనులు చేసేలా అధికారులపై ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి తెస్తున్నారు. మీకు తెలుసు.. ప్రభుత్వాలు మారతాయి. కానీ అధికారులు శాశ్వతంగా ఉంటారు. తప్పుడు పనుల విషయంలో రాజకీయ బాస్‌లకు తోడ్పడే అధికారులు తరువాతి కాలంలో నష్టపోతారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వ్యూహాలకు బలి కాకుండా అధికారులు చట్టప్రకారం నడుచుకోవాలి. వైసీపీ నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా అధికారులు చట్టం ప్రకారం పనిచేసేలా చూడండి. ప్రభుత్వ పెద్దలకు అనుకూలంగా తప్పుడు నిర్ణయాలు తీసుకునే అధికారులకు తరువాత ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తక్షణం మద్యం అమ్మకాల వివరాలు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో ఉంచేలా చర్యలు తీసుకోవాలి. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న యువనేత భేటీలు

- అన్నపురెడ్డి సత్యనారాయణరెడ్డి, అందె నాగ ప్రసాద్, తుమ్మా సాంబశివరావులను కలిసిన లోకేష్
- చేనేతదారుల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు

మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన చర్యలపై తటస్థ ప్రముఖులతో టీడీపీ యువనేత నారా లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. వివిధ రంగాల ప్రముఖులను లోకేష్ కలుసుకొని వారి సలహాలు స్వీకరిస్తున్నారు. మంగళగిరి రూరల్ మండలం ఆత్మకూరుకు చెందిన ప్రముఖ వైద్యులు అన్నపురెడ్డి సత్యనారాయణరెడ్డిని యువనేత లోకేష్ బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 50ఏళ్లుగా అన్నపురెడ్డి సత్యనారాయణ రెడ్డి మంగళగిరిలో నివాసముంటూ ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. తమ ఇంటికి వచ్చిన లోకేష్ ను సత్యనారాయణరెడ్డి కుటుంబసభ్యులు సత్కరించారు. మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్ర చిత్రపటంలో నిలిపేవిధంగా అభివృద్ధి చేయాలన్నది తమ సంకల్పమని, ఇందుకు మీవంతు సహకారం అందించాలని లోకేష్ కోరారు. అనంతరం మంగళగిరికి చెందిన ప్రముఖ చేనేతవస్త్ర వ్యాపారి అందె నాగ ప్రసాద్‌ను కలుసుకుని నియోజకవర్గంలో చేనేతలు ఎదుర్కొంటున్న సాధకబాధకాలను తెలుసుకున్నారు. తర్వాత మంగళగిరికి చెందిన టీఎస్ఆర్ హ్యాండ్ లూమ్స్ అధినేత తుమ్మా సాంబశివరావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంగళగిరిలో చేనేతలను తాను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తాను ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే మంగళగిరి చేనేత వస్త్రాలకు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించేందుకు ప్రత్యేక యాప్‌ను కూడా రూపొందించినట్లు చెప్పారు. యువగళంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పాదయాత్రలో చేనేతలు ఎదుర్కొంటున్న మరికొన్ని సమస్యలు కూడా తమ దృష్టికి వచ్చాయని లోకేష్ పేర్కొన్నారు.









# లక్ష ఓట్ల మెజారిటీతో లోకేష్‌ను గెలిపించుకుంటాం!

## - విస్తృతస్థాయి సమావేశంలో మంగళగిరి నేతల ప్రతిన



మంగళగిరి: రాష్ట్రంలో 5 కోట్లమంది మంది ప్రజల గొంతుకై యువగళాన్ని వినిపించిన యువనేత లోకేష్ ను రాబోయే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారి టీతో గెలిపించుకునేలా యావత్ మంగళగిరి టీడీపీ కేడర్ కలసికట్టుగా సంకల్పించాలని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నందం అబద్దయ్య పిలుపునిచ్చారు. తాడేపల్లి సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సమావే శంలో అబద్దయ్య మాట్లాడుతూ... గత ఎన్నికల్లో లోకేష్ ఓడినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని సొంత నిధులతో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు 27 సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారు. నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి లోకేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిం చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 2014-19 వర కు చంద్రబాబు పరిపాలనచూశాం, ఉమ్మడి రాష్ట్రం లో బాబు పాలన చూశాం, సంక్షేమంతోపాటు అనేక పరిశ్రమలు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు. పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తిచేశారు, రాజధాని నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడి పలు నిర్మాణాలు చేపట్టారు.

లోకేష్ పంచాయితీ, ఐటి మంత్రిగా పలు పరిశ్రమలు తేవడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ.ల రోడ్లు నిర్మించారని చెప్పారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లా డుతూ... యువగళం ద్వారా రాష్ట్రప్రజలకు నేనున్నా నని భరోసా నిచ్చిన నారా లోకేష్‌ను లక్షఓట్ల మెజారి టీతో గెలిపించుకునేందుకు నియోజకవర్గంలోని కేడ ర్ అంతా రాబోయే 100రోజులు కష్టపడి పనిచే యాల్సి ఉంది. మనం రాక్షసుడితో పోరాడుతున్నాం, కలిసికట్టుగా యుద్ధం చేయాల్సి ఉందని చెప్పారు. గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యువనేత లోకేష్ ప్రజా గళాన్ని యువగళంగా రాష్ట్రవ్యాప్తంగా విన్పించారు. ఎన్నికల్లోగా అన్ని నియోజకవర్గాలు చూసుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. మనందరం కలసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో లక్షఓట్ల మెజారిటీ తగ్గ కుండా గెలిపించుకుని, ఆయనకు బహుమతిగా ఇద్దాం, ఇందుకోసం ప్రతి కార్యకర్తా ప్రతినబూనాలి. గత నాలుగున్నర సంవత్సరాలుగా జగన్అనేక మోస పూరిత వాగ్దానాలతో అన్నివర్గాల ప్రజలను మోసగిం చాడు, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది.

అమరావతిని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. మంగళగిరిలో లక్షఓట్ల మెజారిటీ సాధిం చే వరకు ఎవరూ విశ్రమించవద్దు. రాష్ట్రంలో 160 పైచిలుకు స్థానాల్లో మనం గెలవబోతున్నాం, మంగ ళగిరిలో కలసికట్టుగా పనిచేసి యువనేత లోకేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పోతినే ని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంగళగిరి నియో జకవర్గ పార్టీ నాయకులు,మంగళగిరి,తాడేపల్లి, దుగ్గిరాల మండలాలకు చెందిన బాధ్యులు పాల్గొన్నారు.

# వలసవెళ్లిన వారి ఓట్లు తొలగించటంలేదు

## గంపగుత్తగా ఫాం 7 దరఖాస్తులు వస్తున్నాయి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టీడీపీ నేతల ఫిర్యాదు

అమరావతి: శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గాల ఓటర్ల జాబితాలోని తప్పులు, అక్రమాలను టీడీపీ నేతలు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీ నేతలు పిల్లి మాణిక్యరావు, కోనేరు సురేశ్ ఈ మేరకు బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో టీడీపీ తరఫున ఫామ్ 7 దరఖాస్తులు ఇచ్చినప్పటికీ వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించకపోవడంపై నేతలు వివరణ కోరారు. బూత్ నెం 202లో వలసవెళ్లిన వారి ఓట్లు 49 తక్షణమే తొలగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కనిగిరిలో ఓట్ల తొలగింపు దరఖాస్తులు గంపగుత్తగా నమోదు కావడంపై ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫేక్ ఐడీలతో ఓట్ల తొలగింపు దరఖాస్తులు నమోదు చేశారని, 191, 192 బూత్ లలో 249 ఓట్ల తొలగింపు దరఖాస్తులు నమోదు కావడంపై వెంటనే చర్యలు తీసుకొని, తప్పు చేసిన అధికారులు, ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనాను టీడీపీ నేతలు కోరారు.

---

వైసీపీ పతనం మొదలైందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నా రు. ఈ మేరకు బుధవారం ఎక్స్‌లో సోమిరెడ్డి పోస్టు పెట్టా రు. అంగన్ వాడీలు నిరసనలు చేస్తున్నారు. మునిసిపల్ కార్మికులు రోడ్డెక్కారు....వాలంటీర్లూ సమ్మెకు ముహూర్తం పెట్టారు. మరోవైపు రాజకీయ బదిలీలపై నేతలు కస్సు మంటున్నారు. సొంతవర్గం ఎమ్మెల్యేలు సర్దుకుంటున్నారు. పులివెందులలో ప్రజలు రగిలి పోతున్నారు. ఇంకేముంది ముఖ్యమంత్రి గారి మీరు చెప్పుకోవడానికి?

మీ పని అయిపోయింది. వైసీపీ పతనం మొదలైందని సోమిరెడ్డి అన్నారు.

చైతన్యరథం

# కర్షకులు, కార్మికులకు అండగా నిలుస్తున్నది టీడీపీ ఒక్కటే: గొట్టుముక్కల






- తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం డైరీ ఆవిష్కరణ
- పాల్గొన్న పలువురు టీడీపీ నేతలు

అమరావతి: కర్షకులు, కార్మికులకు అండగా నిలుస్తున్నది తెలుగుదేశంపార్టీ ఒక్కటేనని టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో టీఎన్‌టీయూసీ అనుబంధవిభాగం తెలుగునాడు విద్యుత్ కార్మికసంఘం సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 'తెలుగువికాస దైనందిని-2024' పేరుతో డైరీని టీడీపీ నేతలు ఆవిష్కరించారు. గొట్టుముక్కల రఘురామరాజుతో పాటు టీడీపీ నేతలు పరుచూరి అశోక్‌బాబు, గురజాల మాల్యాద్రి, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తెలుగునాడు విద్యుత్ కార్మికసంఘం నేతలు పర్వతనేని సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, కోగంటి వెంకటేశ్వరరావు, శ్రీరామమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రఘురామరాజు మాట్లాడుతూ కార్మికుల కష్టం, వారి శక్తికి గుర్తుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశంపార్టీ స్థాపించాక ఖాకీ దుస్తులు ధరించి జనంలోకి వెళ్లారన్నారు. 2014కు ముందు రాష్ట్రానికి అనేక సమస్యలున్నప్పటికీ, చంద్రబాబునాయుడు కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారు. ముఖ్యంగా ప్రజల కోసం విద్యుత్ రంగ కార్మికులు రేయింబవళ్లు పనిచేశారు. ఎండావాన, రాత్రి పగలు అనే తేడా లేకుండా చంద్రబాబునాయుడి ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి, ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా పనిచేశారు. చంద్రబాబు హయాంలో ఉద్యోగులు, వివిధ విభాగాలకు ఠంచన్‌గా ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలందాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా, ప్రజలకోసం పనిచేసే ఉద్యోగులు, కార్మికుల్ని ఇబ్బందిపెట్టకూడదని చంద్రబాబు భావించారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే విద్యుత్ రంగం సహా..అన్ని రంగాలు నాశనమయ్యాయి. ఈ ప్రభుత్వం ప్రజలపై భారీగా విద్యుత్ ఛార్జీల భారం మోపింది. జగన్ పాలనలో పెరిగిన విద్యుత్‌కోతలు, విద్యుత్ ఛార్జీలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని రఘురామరాజు విమర్శించారు.

### తప్పుచేసిన వారి తాటతీస్తాం: పట్టాభి

ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలనేది తెలుగునాడు విద్యుత్ సంఘం మొదటి డిమాండ్ అని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. జీతాలు సక్రమంగా చెల్లించాలని పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందంటే ఈ సన్నాసి ప్రభుత్వం ఎంతబాగా పనిచేస్తోందో అర్థమవుతోంది. సాధారణంగా ఉద్యోగులు పీఆర్సీ ఇవ్వాలని, డీఏలు చెల్లించాలని, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతుంటారు. కానీ ఈ ముఖ్యమంత్రి వచ్చాకే ఇలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ దుస్థితికి కారణం సైకో అసమర్థ, చేతగాని పాలనే. రాష్ట్రంలోని వనరుల్ని దోచేస్తూ, ప్రజల్ని దోచుకుతింటూ, ఆ సొమ్మంతా దిగమింగుతున్న జగన్ రెడ్డికి ప్రజలతో పాటు, ఉద్యోగుల సమస్యలు, కష్టాలు కూడా పట్టడంలేదు. ఈ ప్రభుత్వంలో ఒకటో తేదీన విద్యుత్ ఉద్యోగులకు జీతాలు అందవుగానీ, ఠంఛన్ గా షిరిడిసాయి సంస్థ బిల్లులు మాత్రం క్లియర్ అవుతాయి. జగన్ రెడ్డికి చెంచాగిరీ చేస్తూ, అటు ప్రజల్ని..ఇటు ఉద్యోగుల్ని ఇబ్బందులు పెట్టే వారి సంగతి తేలుస్తాం. ఈసారి వచ్చే టీడీపీ ప్రభుత్వం తప్పుచేసిన వారి తాటతీసే ప్రభుత్వమే అవుతుంది. శిష్టరక్షణతో పాటు దుష్టశిక్షణ కూడా జరగాలి. అతి మంచితనం కూడా పనికిరాదు. లోకేశ్ రెడ్ బుక్ చూపించడం ఆషా మాషీ కాదు. రెడ్ బుక్ లో నమోదైనవారిని కచ్చితంగా శిక్షించే తీరతాం, అవసరమైతే వారికోసం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జగన్ రెడ్డి పేరుతో ప్రత్యేకంగా ఒక బ్లాక్ నిర్మిస్తాం. ప్రజలసొమ్ము మింగి, వారిని నానా రకాలుగా హింసించిన వారంతా తమ శేష జీవితం అక్కడే గడుపుతారని పట్టాభి స్పష్టం చేశారు.

మన సైకో కొత్తగా 'ఆడుదాం ఆంధ్రా' అంటున్నాడు. 5 ఏళ్లుగా ప్రజలతో ఆడుకున్నాడు.. ఉద్యోగులతో ఆడుకున్నాడు. అది చాలదన్నట్లు ఇప్పుడు ఆటలు ఆడుతాడంటా! ఈసారి ఈ సైకోని మనం కొట్టే దెబ్బ దిమ్మతిరిగేలా ఉండాలి. మొన్ననే ఒకే వేదికపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బాలయ్య బాబు, లోకేశ్‌ల బొమ్మతో జగన్‌రెడ్డికి బ్లాక్ బస్టర్ సినిమా చూపించాం.

జగన్‌రెడ్డి కొత్తగా ఎమ్మెల్యేల బదిలీలకు సిద్ధమయ్యాడు. ఒక నియోజకవర్గంలో పనికిరాని చెత్త, మరో నియోజకవర్గంలో బంగారం ఎలా అవుతుందో చెప్పాలి. జగన్ ఇంకా ప్రజల్ని మోసగించే ప్రయత్నాలు చేస్తున్నాడు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి ఇబ్బందులు ఉన్నా.. ప్రజలపై రూపాయి కూడా విద్యుత్ ఛార్జీల భారం మోపలేదు. విద్యుత్ ఉద్యోగులు సహా అన్ని విభాగా ల వారికి ఒకటో తేదీనే జీతాలు పడేవి. అలాంటి చంద్రబాబు నాయకత్వం మనకు, రాష్ట్రానికి చాలా అవసరమని గ్రహించండి. చంద్రబాబునాయుడు గతంలో రాష్ట్రం రూ.16వేల కోట్ల ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ విద్యుత్ ఉద్యోగులకు 30 శాతం హెచ్ ఆర్ ఇచ్చారు. 2018లో 25శాతం ఇచ్చారు.

రివర్స్ గేర్ పాలనలో ఈ సైకో ముఖ్యమంత్రి ఇచ్చింది కేవలం 8శాతం మాత్రమే. ఫ్రంట్ లైన్ వారియర్స్ అయిన విద్యుత్ ఉద్యోగులకు చిల్లర వేశాడు. ఈ సైకో జగన్ రెడ్డికి ఊరికొక ప్యాలెస్ కావాలి. రుషికొండపై కొత్తగా నిర్మించుకుంటున్న ప్యాలెస్ లో బంగారంతో చేసిన కమోడ్స్..బాత్ టబ్స్ పెట్టిస్తున్నాడని చెబుతున్నారు. తన విలాసాల కోసం విపరీతంగా ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నాడు కాబట్టే, నేడు సమైక్యాంధ్రప్రదేశ్ సమరాంధ్రప్రదేశ్ గా మారింది. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులు, వాలంటీర్లు సహా అందరూ రోడ్లపైకి వచ్చారు. జగన్ రెడ్డిని కార్మికులు, వివిధ విభాగాల ఉద్యోగులు కొత్తగా ఏమీ అడగడంలేదు. గతంలో ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. జగన్ రెడ్డి గతంలో మాట్లాడిన ప్రతి మాట మోసమే. ఇచ్చిన హామీ లు అన్ని బుట్టదాఖలు చేశాడు కాబట్టే, అన్నివర్గాల వారు ఇంకా ఎప్పుడు నెరవేరుస్తావు అంటూ ఈ సైకో ముఖ్యమంత్రిని నిలదీస్తున్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి ఉత్తుత్తి బటన్లు నొక్కి ప్రజల్ని మోసగిస్తున్నాడు. కానీ భవిష్యత్ లో ప్రజలు తమ చేతిలో ఉన్న అసలైన బటన్ నొక్కితే, ఈ ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం కనుమరుగై పోతుంది. రేపు టీడీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక పదేపదే మీ నుంచి వచ్చే ఫిర్యాదు ఏదైతే ఉందో, అది మరలా ఉత్పన్నం కాకుండా చూసే బాధ్యత మాది అని పట్టాభిరామ్ హామీ ఇచ్చారు.

### చంద్రబాబు నాయకత్వం చాలా అవసరం: కేశినేని చిన్ని

కరోనా సమయంలో వైద్య, పారిశుధ్య సిబ్బందితో పాటు విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి ఎంతో కష్టపడి పనిచేశారని టీడీపీ నేత కేశినేని చిన్ని అన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యల పరిష్కారంలో విద్యుత్ సిబ్బంది చూపుతున్న చొరవ నిజంగా ప్రశంసనీయం. టీ.ఎన్.టీ.యూ.సీ అనుబంధ సంఘంలో తెలుగు నాడు విద్యుత్ విభాగమే పెద్దదేమో! టీ.ఎస్.టీ.యూ.సీ సభ్యత్వాలు ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. అందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా. ఒక్క ఛాన్స్ అని నమ్మి అందరూ మోసపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి చంద్రబాబునాయుడి నాయకత్వం చాలా అవసరం. అన్ని కార్మిక సంఘాలు... టీడీపీ నేతలు, కార్యకర్తల్లా ప్రతి ఇంటికి వెళ్లి, ఈ దుర్మార్గుడి పాలన వల్ల జరిగిన నష్టాన్ని, రాష్ట్రం ఎంతలా నష్టపోయిందనే వివరాల్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరుతున్నాను. 165కు పైగా నియోజకవర్గాల్లో టీడీపీ-జనసేన గెలిచేలా టీ.ఎన్.టీ.యూ.సీ అనుబంధ విభాగాలన్నీ సమిష్టిగా పనిచేయాలని చిన్ని సూచించారు.

## కాలానికి అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి: అశోక్‌బాబు

41 సంవత్సరాలుగా తెలుగునాడు విద్యుత్ సంఘం డైరీని ఆవిష్కరించడం సామాన్య విషయం కాదని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. ఇలా ంటి వాటికంటే కూడా మన పనితీరు చాలా ముఖ్యం. ఏ కార్మిక సంఘం అయినా, ఏ నాయకుడు అయినా, తమ పనితీరుతోనే ప్రజల మనసులు గెలవగలరు. అలానే మంచి దార్శనికత, ముందుచూపు కూడా ఉండాలి. ఏరంగం వృద్ధి చెందాలన్నా విద్యుత్తే (పవర్) కీలకం. సాంకేతిక పరిజ్ఞానం పెరిగేకొద్దీ దాన్ని సద్వినియోగం చేసుకునేలా అన్నిరంగాలు,అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు దూరదృష్టితో ఆలోచించాలి.మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మికులు, కార్మిక సంఘాలు కూడా పనితీరు మార్చుకోవాలి. విద్యుత్ రంగంలోని కాంట్రాక్ట్ ఉద్యోగుల తరుపున రెగ్యులర్ ఉద్యోగులు ఒక్కరోజు కూడాఎందుకు ప్రభుత్వాన్ని నిలదీయలేదు? ఒకటో తేదీన జీతాలు రావడం లేదని రెగ్యులర్ ఉద్యోగులు బాధపడుతున్నారు..కానీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎప్పుడు జీతాలు వస్తాయో, ఏ నెలవి ఏ నెలలో వస్తాయో తెలియని పరిస్థితి.చంద్రబాబు హయాంలో అన్నివిభాగాల్లోని రెగ్యులర్ ఉద్యోగులతో పాటే, కాంట్రాక్ట్..ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా ఒకటో తేదీనే జీతాలు అందాయి. ఒకటో తేదీ సెలవు అయితే, దానికి ముందురోజే జీతం సొమ్ము బ్యాంక్ ఖాతాల్లో పడేది. రాష్ట్రానికి ఎన్ని సమస్యలున్నా. ఎప్పు డూ చంద్రబాబు ఉద్యోగుల్ని, ప్రజల్ని ఇబ్బంది పెట్టింది లేదు. అదీ టీడీపీ ప్రభుత్వ నిబద్ధత. తెలుగు నాడు విద్యుత్ కార్మిక విభాగంగానీ, టీ.ఎన్.టీ.యూ.సీ ఇతర విభాగాలు గానీ తెలుగుదేశానికి తప్ప ఇతర పార్టీలకు ఓటు వేయబోవని అశోక్ బాబు అన్నారు.



## విద్యుత్ కొనుగోళ్లలో జగన్‌కు ఎంత కమీషన్ అందిందో తెలియాలి: మాల్యాద్రి

జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ టారిఫ్‌ల మార్పుల పేరుతో ఛార్జీలు పెంచడం ద్వారాగానీ, విద్యుత్ సంస్థలను తనఖా పెట్టిగానీ రూ.64వేల కోట్ల అప్పుల భారం మోపాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి విమర్శించారు. విద్యుత్ రంగంపై ప్రభుత్వానికి ఆదాయం వచ్చినా, సదరుశాఖ సిబ్బంది జీతభత్యాలు పెరిగింది లేదు. అలానే వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతున్నది లేదు. పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు నాణ్యమైన విద్యుత్ అందడం లేదు. విద్యుత్ వినియోగదారుల్ని పీడించి గానీ, పరిశ్రమలు, ఇతర రంగాలపై భారంమోపిగానీ జగన్‌రెడ్డి తాను చేసిన అప్పులు రూపేణగానీ మొత్తంగా రూ.64 వేల కోట్లను ముక్కు పిండి వసూలు చేశాడు. రూ.64వేల కోట్లను ఈ ముఖ్యమంత్రి దేనికి ఖర్చుచేశారంటే సమాధానం లేదు. బయటి మార్కెట్లో అధికధరకు విద్యుత్ కొనడానికి రూ.15 వేల కోట్లను జగన్ దుబారా చేశాడు. ఆ మొత్తంలో ముఖ్యమంత్రికి ఎంత కమీషన్ అందిందో తెలియాలి. చంద్రబాబు నాయుడి హయాంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు విద్యుత్ అమ్మితే, జగన్‌రెడ్డి వచ్చాక బయటి నుంచి అధికధరకు విద్యుత్ కొనాల్సిన దుస్థితి. రాష్ట్రంలోని థర్మల్ స్టేషన్లు, ఇతర పవర్ ప్లాంట్లను కావాలనే మూతవేయించిన జగన్, విద్యుల్ ఉత్పత్తిలో ఏపీని దిగజార్చి, అధికధరకు విద్యుత్ కొన్నాడు. అలానే షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ వంటి తనబినామీల సంస్థలకు విద్యుత్ రంగాన్ని దోచిపెట్టాడని మాల్యాద్రి ఆరోపించారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి మోసపు హామీలు, మంత్రుల మొక్కుబడి చర్చలు..

## అంగన్‌వాడీలపై ప్రభుత్వానిది బాధ్యతారాహిత్యం: ఆచంట సునీత

- అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెపై ముఖ్యమంత్రికి చీమకుట్టినట్టు కూడా లేదు
- మంత్రి బొత్స, సకల శాఖల మంత్రి సజ్జల తూతూమంత్రంగా చర్చలు జరపడం బాధాకరం
- ఎన్నికల తర్వాత జీతాలు పెంచుతామంటున్న ప్రభుత్వ మాటలు హామీలను బుట్టదాఖలు చేయడం కాదా?
- లక్షకు పైగా అంగన్‌వాడీ సిబ్బంది గొంతెత్తి అరుస్తుంటే వారితో మాట్లాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా?
- మంత్రి ఉష శ్రీచరణ్ తన శాఖను విస్మరించి దోపిడీల్లో మునిగి తేలుతున్నారు



అమరావతి: నాలుగేళ్ల 8 నెలల పాలనలో జగన్ రెడ్డి ఏనాడూ అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు, అంగన్ వాడీ కేంద్రాల్ని పట్టించుకోలేదని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. అబద్ధాలు, మోసాలతో అంగన్ వాడీ అక్కచెల్లెమ్మలను వంచించి అధికారంలోకి వచ్చిన జగన్, 16రోజుల నుంచీ రాష్ట్రవ్యాప్తంగా అంగన్ వాడీ సిబ్బంది నిరవధిక సమ్మె చేస్తున్నా కళ్లుండి చూడలేని దుస్థితిలో ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ గిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల్ని అన్ని విధాలా ఆదుకుంటానని చెప్పిన జగన్ రెడ్డికి, నేడు తమ కుటుంబాలు, పిల్లలను వదిలేసి రోడ్లపైకి వచ్చి, నిరసన తెలియ చేస్తూ, గొంతెత్తి నినదిస్తున్న ఆడబిడ్డలు, వారి వేదనా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జగన్‌ను నమ్మిన పాపానికి అంగన్‌వాడీ సిబ్బందితో పాటు ఆశా వర్కర్లు, వాలంటీర్లు సహా దాదాపు 4లక్షల పైచిలుకు బాధితులు నేడు రోడ్లపైకి వచ్చి, తమ న్యాయబద్ధమైన డిమాండ్లు నెరవేర్చాలని వేడుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా కూడా ఈ ముఖ్యమంత్రికి చీమకుట్టినట్టు కూడా లేదని సునీత తప్పుబట్టారు.

**ప్రభుత్వం బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోంది**

అంగన్‌వాడీ సిబ్బందితో ప్రభుత్వం తూతూమంత్రంగా చర్చలు జరుపుతోంది. రోడ్డెక్కిన వారికి న్యాయం చేయాలనే ఆలోచన ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి లేదని అర్థమవుతోంది. మంత్రి బొత్స సత్యనారాయణ, సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్‌వాడీలతో జరిపిన చర్చలు కేవలం మొక్కుబడిగా జరిపినట్టున్నాయి. అంగన్ వాడీ సిబ్బంది డిమాండ్లపై స్పందిస్తూ... మీ డిమాండ్లు నెరవేర్చడం కుదరదని, తరువాత చూద్దామని, సంక్రాంతి తర్వాత మాట్లాడదామని, ఎన్నికల తర్వాత జీతాలు పెంచుతామని చెప్పడం చూస్తే ఈ ప్రభుత్వం ఎంత బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందో అర్థమవుతోంది. మరలా మీ ప్రభుత్వమే వస్తుందని కలలు గంటున్నారా అని బొత్సను, సజ్జలను ప్రశ్నిస్తున్నాం. అసలు స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి లేకుండా అంగన్ వాడీ సిబ్బందితో మంత్రి బొత్స, సజ్జల ఏం చర్చలు జరిపారు? అంగన్ వాడీ సిబ్బంది సమస్యలు, బాధలు కూడా పట్టించుకునేంత తీరికలేకుండా స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఏం చేస్తున్నారు? నిద్రాహారాలు లేకుండా అంగన్ వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె గురించి ముఖ్యమంత్రికి తెలియదని మంత్రి బొత్స చెప్పడం నిజంగా ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయం. 16 రోజులుగా అంగన్ వాడీ సిబ్బంది సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి తెలుసుకోకుండా ఏం చేస్తున్నారు? సంబంధిత శాఖా మంత్రి ఏం చేస్తున్నారు? 16 రోజుల్లో ఒక్కరోజు కూడా అంగన్‌వాడీ సిబ్బందితో ఆమె ఎందుకు మాట్లాడలేదు. మంత్రి పదవి దొరికిందని.. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్నట్టుగా మంత్రి ఉషశ్రీ చరణ్ మద్యం, గ్రానైట్, ఇసుక దోపిడీల్లో మునిగితేలుతూ, ప్రజలసొమ్ము కొల్లగొట్టే పనిలో తీరిక లేకుండా గడుపుతున్నారని సునీత ధ్వజమెత్తారు.

**సాక్షి మీడియాలో దుష్ప్రచారం తప్ప.. ఒరగబెట్టిందేమీ లేదు**

అంగన్ వాడీ సిబ్బందిపై జగన్ రెడ్డి ఎందుకు ఇంత నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలి. సాక్షి మీడియాలో దుష్ప్రచారం చేసుకోవడం తప్ప అంగన్ వాడీ సిబ్బందికి ముఖ్యమంత్రి ఒరగబెట్టింది ఏమీ లేదు. అంగన్‌వాడీ కార్యకర్తల జీతాన్ని గతంలో చంద్రబాబునాయుడు రూ.4,000నుంచి రూ.10,500 లకు పెంచారు. గత ప్రభుత్వం చేసిన సాయాన్ని తానే చేసినట్టు ఈ ముఖ్యమంత్రి చెప్పుకోవడం నిజంగా ఆయన దిగజారుడుతనమనే చెప్పాలి. తాను అధికారంలోకి వచ్చాక కేవలం రూ.1000లు పెంచిన జగన్‌రెడ్డి, మొత్తం అంగన్‌వాడీ సిబ్బందిని తానే ఉద్ధరిస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నాడు. అంగన్ వాడీ సిబ్బంది సమ్మె చేపడితేవారిని భయభ్రాంతులకు గురిచేసి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. సచివాలయ సిబ్బంది, యానిమేటర్స్, వాలంటీర్లతో అంగన్‌వాడీ కేంద్రాలు నడిపేందుకు యత్నించారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా చేయడం సరైందేనా? సమ్మె చేస్తున్న వారితో సంప్రదింపులు జరపకుండా,నియంత్రత్వ ధోరణితో ముందుకెళతారా? తాడేపల్లి ప్యాలెస్‌లో ఉంటూ, సకల భోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డికి, అంగన్‌వాడీ సిబ్బందికి గతంలో ఇచ్చిన హామీలు గుర్తులేవా? వారేమైనా తాడేపల్లి ప్యాలెస్ రాసివ్వమనో, ఆస్తులు రాసివ్వమనో ముఖ్యమంత్రిని కోరారా? తెలంగాణ కంటే ఎక్కువగా జీతాలు పెంచి, గ్రాట్యూటీ అమలు చేస్తామని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందిస్తామని గతంలో జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చమని కోరడం కూడా తప్పేనా అని సునీత ప్రశ్నించారు.

**చంద్రబాబు హయాంలో వర్తించిన ప్రభుత్వ పథకాలు.. ఇప్పుడెందుకు దూరం చేశారు**

చంద్రబాబునాయుడి హయాంలో అంగన్‌వాడీ సిబ్బందికి ప్రతి ప్రభుత్వ పథకం వర్తించింది. జగన్ పాలనలో ఒక్క సంక్షేమ పథకం కూడా అందకుండా చేశారు. కేవలం నెలకు రూ.1000లు పెంచి, సంవత్సరానికి రూ.12వేలు ఇస్తూ, అంగన్ వాడీ సిబ్బందిని అన్ని ప్రభుత్వ పథకాలకు అనర్హుల్ని చేస్తే వారెలా బతకాలి? సకాలంలోవారికి చెల్లించాల్సినబకాయిలు చెల్లించకుంటే అంగన్‌వాడీ కేంద్రాల విద్యుత్ బిల్లులు ఎలా కడతారు? కేంద్రాలను ఎలా నిర్వహిస్తారు? చిన్నారులు,గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన ఆహారం,ఇతర సేవలు ఎలా అందిస్తారు? ఇవన్నీ చాలవన్నట్లు జగన్ రెడ్డి అండతో పేట్రేగుతున్న వైసీపీ నేతలు, కార్యకర్తలు..అంగన్‌వాడీ సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నారు. తమకు ఎదురవుతున్న వేధింపులపై నోరెత్తలేని స్థితిలో అంగన్‌వాడీ సిబ్బంది భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. ఎక్కడైనా, ఎవరైనా బయటకొచ్చి జరిగిన అన్యాయం చెప్పుకున్నా వారికి ఎలాంటిన్యాయం దక్కడం లేదు. అనపర్తి నియోజకవర్గం రంగంపేట మండలంలో స్థానిక ఎంపీటీసీ అంగన్‌వాడీ కార్యకర్తను వేధిస్తుంటే, ఆమె పోలీసుల్ని ఆశ్రయించగా, చివరకు ఆమెనే బెదిరించే స్థాయికి వచ్చారు. ప్రభుత్వం నుంచి న్యాయంగా రావాల్సిన సాయం ఏదీ అందించకపోగా.. ఈ విధంగా వైసీపీ కామాంధుల వేధింపులు తట్టుకొని అంగన్‌వాడీ సిబ్బంది ఎలాబతకాలి.. ఎలా పనిచేయాలి?నా అక్కచెల్లెమ్మలు అంటూ కబుర్లుచెప్పకుండా జనాల్లోకి వస్తే, ఆడబిడ్డలు, ముఖ్యంగా అంగన్‌వాడీ సిబ్బంది పడే బాధఏమిటో జగన్‌రెడ్డికి తెలుస్తుంది. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే అంగన్‌వాడీ సిబ్బంది న్యాయబద్ధమైన డిమాండ్లు, సమస్యలు పరిష్కరిస్తుందని సునీత హామీ ఇచ్చారు.

## నీచమైన భాషకు బ్రాండ్ అంబాసిడర్ రోజా

**రోజా మాటలు, ఆమె హావభావాలు చూసి సాటి మహిళగా సిగ్గుపడుతున్నా: గౌతు శిరీష**



అమరావతి: రాజకీయాల్లో మహిళలు ఎంతో హుందాగా, ఆదర్శంగా ఉండాలి.. కాని మంత్రి రోజా మాత్రం మహిళా అన్న సంగతి మరిచి మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. రోజా అంటే నీచమైన భాషకు బ్రాండ్ అంబాసిడర్ అని బుధవారం ఒక ప్రకటనలో శిరీష విమర్శించారు. టీడీపీ నాయకుల గురించి రోజా మాట్లాడే మాటలు, ఆమె హావభావాలు చూస్తుంటే సాటి మహిళగా సిగ్గుపడుతున్నాం. జగన్ రెడ్డి ప్రాపకం కోసం, మీ సీటు కోసం అసభ్యంగా మాట్లాడుతున్నారు. టీడీపీ 175స్థానాల్లో పోటీ చేయటం గురించి రోజా నోరు పారేసుకున్నారు. టీడీపీ అంటే క్రమశిక్షణ కలిగిన పార్టీ. మా పార్టీలో కార్యకర్త నుంచి నాయకుల వరకు హుందాగా ఉండేటట్టు చంద్రబాబు తీర్చిదిద్దుతారు.ఎప్పుడు ఎన్నికలువచ్చినా 175నియోజకవర్గాల్లో గెలవగలిగే అభ్యర్థులతో టీడీపీ సిద్ధంగా ఉంది. వైసీపీలో ఎమ్మెల్యేలే బయటకు వెళ్లిపోతున్నారు. జగన్‌రెడ్డి ఓటమి భయంతో ఎమ్మెల్యే అభ్యర్థులను మారుస్తున్నారు.జగన్‌రెడ్డిపై ప్రజా వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉండటంతో రోజా పిచ్చి పట్టినట్లుగా మాట్లాడుతున్నారని శిరీష విమర్శించారు.

## 'వై ఏపీ నీడ్స్ జగన్' అంశంపై విచారణ వాయిదా

అమరావతి: ఏపీలోని జగన్ ప్రభుత్వం చేపట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం నాడు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం ముందు ఉంచారు. ఆర్టీఐ ద్వారా తీసుకున్న వివరాలు కోర్టుకు ఇచ్చామని పిటిషనర్ తరపు న్యాయవాది వెల్లడించారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

కాగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ప్రజాధనాన్ని వినియోగించకుండా అడ్డుకోవాలని మంగళగిరికి చెందిన జర్నలిస్టు కట్టెపోగు వెంకయ్య హైకోర్టులో పిటిషన్ వేశారు. అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎస్, సాధారణ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలకశాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీరు శాఖల ముఖ్య కార్యదర్శులు, కేంద్ర కేబినెట్ కార్యదర్శి, వ్యక్తిగత హెూదాలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని ప్రతివాదులుగా పేర్కొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

**ఆరుగురు తూ.గో. జిల్లా వాసులు మృతి**

టెక్సాస్: అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు తూర్పుగోదావరి జిల్లా వాసులు చనిపోయారు. జాన్సన్ కౌంటి క్లూబర్న్ హైవే నెంబర్ 67లో ఈ ప్రమాదం జరిగింది. తూ.గో జిల్లా వాసులు ప్రయాణిస్తున్న కారును హైవే రోడ్ లో అతి వేగంగా వస్తున్న ట్రక్ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. ఘటన గురించి తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు వచ్చి.. ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని తెలుస్తోంది. ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నట్లుగా తెలుస్తోంది. నిబంధనల ప్రకారం మృతుల వివరాలను ఇంకా పూర్తి స్థాయిలో అధికారికంగా వెల్లడించలేదు. టెక్సాస్ పబ్లిక్ సేఫ్టీ డిపార్టుమెంట్ మొత్తం ఆరుగురు చనిపోయారని నిర్ధారించింది. తప్పు ఎదురుగా వస్తున్న ట్రక్ దా.. తూ.గో వాసులు ప్రయాణిస్తున్న కారుదా అన్నదానిపై ఇంకా పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రమాదంలో చనిపోయిన వారంతా తెలుగు వారని తెలియడంతో.. తెలుగు సంఘాలు వెంటనే అధికారవర్గాల్ని సంప్రదించాయి. వారికి కావాల్సిన సమాచారన్ని అందించడంతో పాటు.. ఇండియాలోని వారి కుటుంబీలకు తెలిసేలా ఏర్పాట్లు చేశారు. మృతదేహాల్ని ఇండియాకు పంపేందుకు



అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. చనిపోయిన వారంతా మంచి భవిష్యత్ ఉన్న యువకులు కావడంతో తెలుగు కమ్యూనిటీలో విషాదం నెలకొంది.

చైతన్యరథం

# చర్చకు సవాల్ విసిరి తోక ముడిచిన సీదిరి

## మంత్రి అప్పలరాజుకు లోకేష్ గురించి మాట్లాడే అర్హత లేదు: కొల్లు

విజయవాడ: ఉత్తరాంధ్ర అభివృద్ధిపై బహిరంగ చర్చ కోసం సవాల్ చేసిన మంత్రి సీదిరి అప్పల రాజు చివరికి తోకముడిచారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఉద యం చర్చకు తాము సిద్ధమని మంత్రి అప్పలరాజు కు మంగళవారం కొల్లు రవీంద్ర బహిరంగ లేఖ రాశారు. చెప్పిన మేరకు కొల్లు రవీంద్ర ప్రెస్ క్లబ్ వద్దకు చేరుకున్నారు. అయితే మంత్రి అప్పలరాజు మాత్రం రాలేదు. దీనిపై కొల్లు మాట్లాడుతూ ఉత్త రాంధ్ర అభివృద్ధిపై మంత్రి సీదిరి అప్పలరాజు సవాల్‌కు స్పందించి తాము బహిరంగ చర్చకు వచ్చా మన్నారు. అభివృద్ధి విషయంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమన్నారు. చెప్పిన విధంగా రాలేక అప్పల రాజు తోక ముడిచారన్నారు. యువగళం పాద యాత్రపై విమర్శలు చేస్తూ అప్పలరాజు బహిరంగ లేఖ రాశారు. ఆయన లేఖపై స్పందించి, బహిరంగ చర్చకు విజయవాడ ప్రెస్ క్లబ్ వద్ద కు బుధవారం ఉదయం 11 గంటలకు రావాలని చెప్పాం. చర్చకు రాకుండా తోక ముడిచిన అప్పల రాజుకు లోకేష్ గురించి



మాట్లాడే అర్హత లేదు. గతంలో మీ నాయ కుడు మార్నింగ్, ఈవ్‌నింగ్ వాక్ చేశాడు. కోర్టు వాయిదాల పేరుతో ప్రతివారంలో శుక్రవారం నుం చి మూడు రోజులు రెస్ట్ తీసుకున్నాడు. మా యువ నాయకుడు లోకేష్ ఎండ, వాన లెక్క చేయకుండా పాదయాత్ర పూర్తి చేశాడు. తండ్రిని అక్రమంగా అరెస్టు చేస్తే, పాదయాత్రను ఆపి లోకేష్ వెళ్లడం తప్పా. మీ నాయ కుడి నాన్న చనిపోతే..మృతదేహాన్ని పక్కనపెట్టుకుని ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాల సేకరణ చేయించిన చరిత్ర మీదని కొల్లు విమర్శించారు.

### మీది బీసీ ద్రోహుల పార్టీ

బీసీలను అన్ని విధాలా అణగదొక్కిన చరిత్ర మీ జగన్‌ది. వారికి అందాల్సిన పథకాలు, నిధులు నిలి పేశాడు. మీసీట్లు కోసం లోకేష్‌పై నోరు పారేసుకుం టారా. ఎవరి హయాంలో బీసీలకు ఎక్కువ అభివృద్ధి జరిగిందో చర్చకురండి. పేపర్ పులుల్లావాగడం కాదు.. అంశాల వారీగా చర్చకు రండి. నీ సీటు కోసం బీసీలను అడ్డు పెట్టుకుంటున్న నిన్ను చూస్తుం టే సిగ్గేస్తుంది. చేతి వృత్తుల వారికి జీవనోపాధి లేకుండా చేశారు. మీకు దమ్ముంటే బహిరంగ చర్చకు రండి... లేదంటే నోరు మూసుకోవాలని కొల్లు స్పష్టం చేశారు.

### దోపిడీకి మరో కొత్త డ్రామా

ఆడుదాం ఆంధ్ర వల్ల ప్రజలకు ప్రయోజనం ఏమిటి. జగన్ దోచుకోవడానికి ఇదొక కొత్త డ్రామా. స్టేడియంల అభివృద్ధి లేదు.. క్రీడాకారులకు ప్రోత్సా హం లేదు. అప్పలరాజు నోరు అదుపులో పెట్టుకో వాలి. చర్చకు రాకుండా పారిపోయిన నువ్వు ఇంకో సారి వాగితే రోడ్లమీద తిరగనివ్వబోమని కొల్లు హెచ్చరించారు.

---

## వైసీపీకి తొత్తులుగా పోలీసు అధికారులు

- గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌గూడూరు

చైతన్యరథం: రాష్ట్రంలో శాంతిభద్రతలు గజారుతున్నాయని ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు ప్రోత్సహిస్తూ ప్రజల్లో ఇప్పటికే పోలీసులు వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్న భావన తొల గించుకుని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. రాజ్యాంగం కృంచిన హక్కులను అనుసరించే ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళతాయనే విషయాన్ని వైసీపీ మరిచిపోయి దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఏ పార్టీ నాయకులనైనా, కార్యకర్తలనైనా బైండోవర్ ఓవర్ చేసుకునే అధికారం పోలీసులకు లేదని ఎమ్మార్వోలు మాత్రమే అ పని చేయాలని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. పోలీసులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే తగిన మూల్యం ఛెంచుకోక తప్పదని హెచ్చరించారు. టిడిపి నాయకులను బైండోవర్ చేసుకునే అధి కారం పోలీస్ అధికారులకు లేదని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పేర్కొన్నారు. గత రెండు రోజులుగా పోలీస్ శాఖ అధికారులు టిడిపి నాయకులను బైండోవర్ చేసు కుం టామని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థపై ఉన్న నమ్మకంతో ఈ ప్రాంతంలోని టిడిపి నాయకులు 2010వ సంవత్సరంలో సంతకాలు చేయడం జరిగిందని దానిని ఆసరాగా తీసుకొని పోలీసు అధికారులు ప్రస్తుతం టిడిపి నాయకులను బైండోవర్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బైండోవర్ చేసుకునే అధికారం పోలీసులకు లేదని కేవలం తాసిల్దారులకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ మేరకు న్యాయస్థానాలు తీర్పు వెల్లడించాయని తెలియజేశారు.

## గిరిజనుల సత్తా ఏంటో ఈ సైకో జగన్‌రెడ్డికి రుచి చూపించాలి

### శ్రేణులకు మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పిలుపు



సత్తెనపల్లి (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ విజయంతో గెలిపించి గిరిజనుల సత్తా ఏంటో ఈ సైకో జగన్‌రెడ్డికి రుచి చూపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు పార్టీలో చేరారు. వారికి కన్నా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... వైసీపీ పాలనలో గిరిజనులు అన్నివిధాలుగా అన్యాయానికి గురైయ్యారని, గిరిజనులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేసి జగన్ రెడ్డి గిరిజన ద్రోహిగా మిగిలాడన్నారు. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో వైసిపి ప్రభుత్వం గిరిజన విధ్వంసమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో గిరిజనులు ఏకతాటిపైకి వచ్చి జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

### గిరిజనాభివృద్ధికి జగన్ తిలోదకాలు : కొండా రెడ్డి నరహరి వర ప్రసాద్

వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గిరిజనులపై దాడులకు పాల్పడుతూ... గూడెల్లో, తండాల్లో నివాసం ఉండే వారి సంక్షేమాన్ని పూర్తిగా రద్దు చేసిందని, జగన్ గిరిజనాభివృద్ధికి తిలోదకాలు ఇచ్చారని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వర ప్రసాద్ వ్యాఖ్యానించారు. టీడీపీ హయాంలో రాష్ట్రంలో ప్రతి జిల్లాలో కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలతో గిరిజన భవనాలు, పది లక్షలతో కమ్యూనిటీ భవనాలు నిర్మించారని, కొన్ని వేల గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరేలా నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తే... జగన్ ప్రభుత్వంలో అటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నీళ్లు వదిలేసాడని విమర్శించారు. టీడీపీ హయాంలో గిరిజన మత సంస్కృతి సాంప్రదాయాలు వారి ఆచారాలు అన్నింటిని ఓ బ్రాండ్ తీసుకొచ్చేలా తగిన విధివిధానాలు రూపొందిస్తే... ఈ జగన్ ప్రభుత్వం వాటన్నింటిని నిర్వీర్యం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాలుగున్నర సంవత్సరాల సైకో జగన్ పాలనను ఆంధ్ర రాష్ట్రం మరో ఆఫ్ఘనిస్తాన్లా..తయారైందని ఎద్దేవా చేశారు. తాలిబన్ల పాలనలో ఆఫ్ఘనిస్తాన్ లోని మహిళలు వారి హక్కులు కోల్పోయి తీవ్ర చిత్రహింసలకు లోనైతే ఈ సైకో జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రంలోని గిరిజన మహిళలు అనేక దాడులకు గురవుతూ హింసను ఎదుర్కొంటున్నారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటన్నింటికీ బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని జగన్ రెడ్డి పతనాన్ని ఆంధ్ర రాష్ట్ర గిరిజనులు త్వరలోనే సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తోకల నాగభూషణం, పల్నాడు జిల్లా టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట నాయక్, ప్రధాన కార్యదర్శి రావుల కొండలు, చలంచర్ల సురేష్ కుమార్, మేడా రామకృష్ణ, చినుకూని విజయ ,మొగిలి వీర లంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పవన్ సమక్షంలో జనసేనలో చేరిక

అమరావతి: వైసీపీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జనసేన పార్టీలో చేరారు. బుధవారం జనసేనాని పవన్ కల్యాణ్ చేతుల మీదుగా వంశీ కృష్ణ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. వైసీపీలో చేరకముందే నేను పవన్ కల్యాణ్‌కు అభిమానిని. పవన్ ఆలోచనలు నచ్చి నేడు జనసేనలో చేరాను. నేను నా సొంత పార్టీలోకి వచ్చాననే ఆనందం ఉంది. గతంలో ప్రజారాజ్యంలో నేను పని చేశాను. యువరాజ్యం జిల్లా అధ్యక్షుడిగా పవన్ కళ్యాణ్‌తో నాడు తిరిగాను. పవన్ కళ్యాణ్ అంటే అభిమానం నేటికీ ఉంది. నేను వైసీపీకి రాజీనామా చేసి, జనసేనలో చేరాను. గతంలో వైసీపీ అభివృద్ధి కోసం నేను కష్టపడ్డాను. ఇప్పుడు జనసేన కోసం అదే అంకితభావంతో పని చేస్తాను. అందరినీ కలుపుకుని ముందుకు సాగుతాను. కొన్ని శక్తులు, కొన్ని కారణాల వల్ల వైసీపీని వీడుతున్నాను. నాకు ధైర్యంగా ఉంటూ నాతో నడిచి వస్తున్న వారందరికీ నా కృతజ్ఞతలు. ఇంకా చాలా మంది జనసేనతో కలిసి నడిచేందుకు



సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే వారంతా అధికారికంగా పార్టీలోకి వస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్‌తో కలిసి నడుస్తాను. తప్పకుండా జనసేనకు అద్భుతమైన ప్రజాదరణను అందరూ చూస్తారు" అని వంశీ కృష్ణ పేర్కొన్నారు.

ఉత్తరాంధ్రలో బలమైన నాయకుడు వంశీకృష్ణ యాదవ్‌తో 2009 నుంచి తనకు పరిచయం ఉందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్అన్నారు. యువరాజ్యం అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి యంగ్ లీడర్‌గా పని చేయడం చూశానన్నారు. మళ్లీ 2023లో ఎమ్మెల్సీగా ఉంటూ జనసేనలో చేరిన వంశీకృష్ణను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యువరాజ్యంలో ఉన్న వ్యక్తులు నేడు చాలా మంది కీలక వ్యక్తులుగా మారారన్నారు. వంశీకృష్ణ తన సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని చెప్పడం ఆనందం కలిగించిందన్నారు. వైసీపీ పాలన గురించి కాకుండా జనసేన సిద్ధాంతాలను నచ్చి వచ్చానని తెలిపారన్నారు. పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు.

ఒక నియోజకవర్గానికే పరిమితం కాకుండా.. రాష్ట్ర నాయకుడిగా వంశీ ఎదగాలన్నారు. మంచి భవిష్యత్ ఇచ్చేలా నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వ్యవహారం మొత్తం ఒక క్రమంలో నడిపిన పీఏసీ ఛైర్మన్ మనోహర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ భవిష్యత్‌ను నిర్దేశించే ఎన్నికలు త్వరలో రాబోతున్నాయన్నారు.

జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ సమక్షంలో వంశీ ఈరోజు జనసేనలో చేరారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా కింది స్థాయి నుంచి ఎమ్మెల్సీ స్థాయికి వంశీకృష్ణ ఎదిగారన్నారు. మూడు నెలల నుంచి స్థానిక సమస్యలు, ప్రజా సమస్యలపై స్పందించలేకపోతున్నామనే ఆవేదన ఉందన్నారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి పని చేయాలనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. జనసేనలో చేరేందుకు చాలా మంది ఆసక్తి చూపుతున్నారన్నారు. విశాఖలో వైసీపీ కోసం వంశీకృష్ణ అహర్నిశలు పని చేశారని.. ఏడు సార్లు నగర అధ్యక్షుడిగా ఉన్న వంశీకృష్ణ జనసేనలోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

చైతన్యరథం

# అంగన్వాడీల పోరు ఉధృతం

**ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో హోరెత్తిన ఆందోళనలు**

**ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి యత్నం... అడ్డుకున్న పోలీసులు**



విజయవాడలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో అంగన్వాడీలు పోరాటాన్ని ఉధృతం చేశారు. ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమంతో ఆందోళనలను హోరెత్తించారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు ఇతర అంగన్వాడీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకూ సమ్మెను విరమించబోమని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. ఆందోళనలో భాగంగా బుధవారం ఉదయం రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇంటిని అంగన్వాడీలు ముట్టడించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్మాన ప్రసాదరావు ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు అంగన్వాడీలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి ధర్మాన ప్రసాద్ ఇంటి వద్ద బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎండల్లో మేము ఏసీల్లో మీరా అంటూ నినాదాలు చేశారు. జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు నివాసం ఎదుట అంగన్వాడీలు ఆందోళన వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఇంటిని అంగన్వాడీ కార్యకర్తలు ముట్టడించారు. ఎమ్మెల్యే ఇంటి ముందు బైఠాయించి నినాదాలు చేశారు. విజయవాడ ధర్నా చౌక్‌లో అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ధర్నా చేపట్టిన అంగన్వాడీలను పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గిరి కార్యాలయం ఎదుట బుధవారం అంగన్వాడీలు నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానికంగా ఎమ్మెల్యే అందుబాటులో లేరని కార్యాలయ సిబ్బంది తెలిపినా.. ఆయన వచ్చేంత వరకూ వేచి ఉంటామని అంగన్వాడీలు అక్కడే బైఠాయించారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి ఇంటి ముట్టడికి యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, అంగన్వాడీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. నెల్లూరులో అంగన్వాడీల పోరాటానికి పలు రాజకీయ పార్టీలు తమ మద్దతు తెలిపాయి. కడపలో డిప్యూటీ సీఎం కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఆందోళన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లిలో అధికారులకు అంగన్వాడీలు వినతిపత్రాలు అందజేశారు. అనంతపురంలో మంత్రి ఉష శ్రీచరణ్ ఇంటి ముట్టడికి యత్నించిన అంగన్వాడీలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సమ్మె చేస్తున్న శిబిరం నుంచి నియోజకవర్గంలోని అన్ని మండలాల అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి మంత్రి ఇంటి ముట్టడికి యత్నించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని ముందుకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ప్రభుత్వానికి, మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మంత్రి ఇంటి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని తేల్చి చెప్పారు.



విజయవాడ ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీలను అడ్డుకుంటున్న పోలీసులు



మంగళగిరిలో



దెందులూరులో



అనంతపురం కళ్యాణదుర్గంలో మంత్రి ఉషశ్రీ చరణ్ ఇంటి వైపు వెళ్లేందుకు దూసుకువస్తున్న అంగన్వాడీలను అడ్డుకుంటున్న పోలీసులు



కడపలో డిప్యూటీ సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తున్న అంగన్వాడీలు



జగ్గంపేటలో జ్యోతుల చంటిబాబు ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు

## అంగన్వాడీలపై లాఠీచార్జి దుర్మార్గం

**ఆడుదాం ఆంధ్రాకు స్పందన కరువు - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ**

అమరావతి: అంగన్వాడీలు గత 16 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, పోలీసులను అడ్డుపెట్టుకొని అంగన్వాడీల ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రభుత్వం చూస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీలపై జగన్ ఉక్కు పాదం మోపుతున్నారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడీలపై పోలీసులు లాఠీచార్జీ చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్లక్ష్యం చేసి, ఇప్పుడు ఆడుదాం ఆంధ్రా పేరుతో కొత్త నాటకానికి తెరతీసారని విమర్శించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకుల హడావుడి తప్ప ప్రజల్లో స్పందన లేదని ఆయన అన్నారు. నాలుగున్నరేళ్లుగా క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేసిన జగన్ ప్రభుత్వానికి ఈ కార్యక్రమం నిర్వహించే అర్హత లేదన్నారు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో అంగన్వాడీ టీచర్ నాగమణి ని వేధించిన వారిపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. టీచర్ ని వేధించిన వారిపై పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలన్నారు.



# ధరలు ఆకాశంలో.. ప్రజలు పాతాళంలో!

[illegible]

## ప్రజల బతుకులతో ఆటలాడుతున్న వైసీపీ ప్రభుత్వం

**ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వ్యక్తి జగన్ రెడ్డి**

**పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ**

పుట్టపర్తి (చైతన్యరథం): [illegible]



[illegible]

## టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకూ న్యాయం

**- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): [illegible]

# మోసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్



- పైకి విశ్వసనీయత.. లోపలంతా దగాకోరు పనులే
- నమ్ముకున్న కుటుంబ సభ్యుల్ని, ఎమ్మెల్యేలనే మోసం చేశారు
- అమరావతిని నాశనం చేశారు.. ఉద్యోగులు, నిరుద్యోగుల్ని రోడ్డెక్కించారు
- ఇన్ని రోజులు జనంతో ఆటలు ఆడి.. ఇప్పుడు ఆడుదాం ఆంధ్రా అంటున్నారు
- జగన్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి పరిటాల సునీత మండిపాటు

[illegible]

# రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలి

**జమ్మలమడుగులో భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ**



[illegible]

# డీఎస్సీ అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న జగన్ రెడ్డి

**డీఎస్సీ ప్రకటిస్తావా? కుర్చీ దిగుతావా? అంటూ నినదించిన డీఎస్సీ అభ్యర్థులు**

**సంఘీభావం ప్రకటించిన తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, డివైఎఫ్ఐ**

[illegible]



[illegible]

## శ్రీశైలంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

శ్రీశైలం (చైతన్యరథం): [illegible]



[illegible]

# రూ.1,000 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలి

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటం ముఖ్యమంత్రికి తగదు!**

- గొప్పలు, పెద్ద మాటలు కట్టిపెట్టి... ప్రజలకు గట్టి మేలు తలపెట్టాలి!
- ఆరోగ్యశ్రీ సేవలు 25 లక్షలు పెంచుతామన్న 3 రోజులకే ఆరోగ్యశ్రీపై ఆస్పత్రుల యాజమాన్యాలు నోటీసులు ఇవ్వడం ముఖ్యమంత్రి చేతకానితనానికి నిదర్శనం!
- ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి [illegible] ప్రసాద్

[illegible]



[illegible]

## నమ్మించి మోసం చేయడంలో పీహెచ్ డి చేసిన జగన్ రెడ్డి

**మంగళగిరి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు**



[illegible]

## టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**పంచాయతీ నిధులను దోచుకున్న ఘనత జగన్మోహన్‌రెడ్డిదే**

**టీడీపీ సర్పంచులు మాజీ సర్పంచులతో సమావేశమైన ముత్తుముల**



[illegible]

# నమ్మక ద్రోహానికి మారుపేరు జగన్ రెడ్డి

**టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్**



[illegible]

**మోసగాళ్లకు మోసగాడు జగన్ రెడ్డి : టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రామచంద్ర శ్రీనివాసరావు**

[illegible]

# ఆడుదాం ఆంధ్ర కాదు.. అడుగుదాం ఆంధ్రా

- జగన్ రెడ్డి నమ్మక ద్రోహంపై గళం విప్పుతున్న ప్రజానీకం
- హామీలెందుకు అమలు చేయలేదని నిలదీస్తున్న జనవాణి
- జగన్ రెడ్డికి ధైర్యముంటే ప్రజల్లోకి రావాలని డిమాండ్ చేసిన వర్ల కుమార్ రాజా



[illegible]

# కందుకూరులో రోగుల ఆకలికేకలు

- నాసిరకం భోజనం తినలేక పస్తులు
- ఇన్ పేషెంట్ రోగులకు బ్రేక్ ఫాస్ట్ క్యాన్సిల్
- గర్భిణీలు, బాలింతలకు అందని పౌష్టిక ఆహారం
- టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలనలో వెల్లడైన వాస్తవాలు



[illegible]

# పొన్నూరు ఎమ్మెల్యే దోపిడీలో సీఎం జగన్‌కి వాటా



- గ్రావెల్ అక్రమ తవ్వకాలతో 2,200 కోట్ల దోపిడీ
- పర్యావరణ నిబంధనల అతిక్రమణ
- రెండో రోజు ప్రజాపోరు పాదయాత్రలో ధూళిపాళ్ల నరేంద్ర





[illegible]

## తాత ముత్తాతలు ఇచ్చిన ఆస్తులు కొట్టేసేందుకే జగన్ రెడ్డి భూభక్ష పథకం

- రైతు పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి ఫోటోలు ఎందుకు?
- వైసీపీ ప్రభుత్వం దురుద్దేశంతో తీసుకొచ్చిన భూ రక్షణ చట్టాన్ని.. అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తాం
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



[illegible]

## గన్నవరం నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా ముద్రించాలి

రంగయ్య అప్పారావుపేట గ్రామ పంచాయతీకి ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

[illegible]

## జగన్ ప్రభుత్వంలో ఏఒక్కరూ సంతోషంగా లేరు

- శాసనసభ్యులు గద్దె రామమోహన్



[illegible]


ఆదుకోమంటున్న
అంగన్వాడీలు
ఆడుకుంటున్న
సైకో
జగన్